
# లవ్‌ట్రాప్

- బొమ్మిడి అచ్చారావు



# మిడ్‌నైట్ ఛానెల్

**శ్రీ**ధర్ బస్ దిగేసరికి సాయంత్రం అయిదున్నర గంటలైంది. ఆటో చేసుకుని మేనమామ ఇంటికి చేరుకున్నాడు. గేటు తెరచుకొని ఇంట్లోకి అడుగుపెట్టాడు. అత్త ఎదురొచ్చింది.

"**ఎం**దుకత్తా ఫోన్ చేసి రమ్మన్నావు? ఏమైనా విశేషమా?'' శ్రీధర్ వస్తూనే అడిగాడు.

లక్ష్మీరాజ్యం నవ్వుతూ చూసి, ''ఇదేనా రావటం?... రమ్మనగానే వచ్చావు, సంతోషం. ప్రయాణం చేసి అలసిపోయి వుంటావు. గీజర్ ఆన్ చేస్తాను. హాయిగా స్నానం చేసిరా, నీకు ఇష్టమైన కూరలన్నీ సిద్ధంగా వున్నాయి. భోజనం చేశాక అన్ని విషయాలు మాట్లాడుకుందాం. ఈలోగా మీ మామయ్య కూడా వస్తారు.'' అన్నది.

శ్రీధర్ పక్కగదిలోకి వెళ్లి సూట్‌కేస్ పక్కన పెడుతుండగానే మనీష సుడిగాలిలా గదిలోకి దూసుకొచ్చింది.

''ఏం బావా, ఇదేనా రావటం?'' అనడిగింది అతనికెదురుగా నిలబడి. శ్రీధర్ మరదలి వంక నవ్వుతూ చూసి ''సరిగ్గా మీ అమ్మ అడిగినట్టే అడిగావు... పన్నెండు గంటలు బస్‌లో ప్రయాణం చేసి వచ్చాను, ఒళ్ళంతా పులుసయి పోయింది'' అన్నాడు.

''అయితే అమ్మను పులుసు పెట్టొద్దని చెపుతాను'' అన్నది మనీష.

ఆమె చెవి పట్టుకొని మెలిపెట్టి ''ముదిరిపోయావు సుమా!'' అన్నాడు.

మనీష ''నేను కాదు, నువ్వు ముదిరి పోయేలా వున్నావు ఇంకొన్నాళ్లు పోతే! బ్రహ్మచారి, బెండకాయ ముదిరితే పనికిరావు... తొందరగా పెళ్లి చేసుకోకూడదా!'' అన్నది అతని బుగ్గమీద పొడుస్తూ.

''ఏయ్... నీకు పొగరెక్కువైంది.''

''నువ్వు నా మెళ్లో మూడుముళ్లు వెయ్యి, తక్కువైపోతుంది పొగరు.'' అతని ముఖం మీద ముఖం పెట్టింది ముద్దు పెట్టుకొమ్మన్నట్టు.

'అనవసరంగా రెచ్చగొడ్తున్నావు. ఆ తర్వాతి పరిస్థితులకు నా బాధ్యత లేదు' అన్నాడు శ్రీధర్.

''ఎందుకా చేతకాని కబుర్లు... కన్నెపిల్ల పెదాలందిస్తే కూడా దిక్కులు చూస్తూ ప్రగల్భాలు పలికే వాడ్ని నిన్నే చూశాను...'' కళ్ళు టపటప కొడుతూ గేలి చేసింది మనీష.

చటుక్కున ఆమె ముఖాన్ని రెండు చేతులతోను బిగించి ఆమె ఎర్రటి లేత పెదాలమీద గాఢంగా, నెత్తురు చిట్లేలా ముద్దుపెట్టుకున్నాడు శ్రీధర్. ఆమెకు ఊపిరాడలేదు.

శ్రీధర్ అంతటితో ఒదిలిపెట్టలేదు. మనీషని భుజాలు పట్టి గట్టిగా తన గుండెలకు హత్తుకున్నాడు. మెత్తని ఆమె గుండె ఎత్తులు అతని గుండె గాలంలో చిక్కుకుపోయి, మాకీ బంధనమే బావుందన్నట్టు ఒదిగిపోయాయి.

మనీష తన చేతుల్ని శ్రీధర్ నడుము చుట్టూ వేసి మరింతగా అతనికి అదుముకుంది. శ్రీధర్‌లో వేడి ప్రజ్వరిల్లింది. మరో క్షణం అదే పరిస్థితి కొనసాగితే ఏమయ్యేదో గాని, మనీష చెల్లెలు అర్పణ అకస్మాత్తుగా గదిలోకి వచ్చేసింది.

అక్కని బావని ఆ స్థితిలో చూసి, పెద్ద పెద్ద కళ్లతో బెదిరిస్తున్నట్టు అక్కవైపు చూసి ''నీ సంగతి






## 7 l లక్షలు ఇస్తే రెడీ!

**ఫి**ల్మ్ ఇండస్ట్రీ అనేది ఒక విచిత్రమైన సాలెగూడు. ఒకళ్లనొకళ్లు తిట్టి పోసుకోవడం లేని రోజంటూ ఉండదేమో! ఆ మధ్య సినిమా పూర్తయ్యాక ప్రొడ్యూసర్ డబ్బులు ఎగ్గొట్టేశాడు బాబో! అంటూ తారలు ఆక్రోశించారు.(మన తెలుగు ఫీల్డ్‌లో కూడా). అయితే దీనికి భిన్నంగా ఐశ్వర్యారాయ్ ముందు 51 లక్షలకి ఒప్పుకుని ఇప్పుడు 71లక్షలు ఇస్తేనే డాన్స్ చేస్తానంటోందిట. నేను 62 లక్షలకి ఓకే చేయించుకున్నా కూడా ఫోన్‌లో. మళ్లీ ఇలా చేయడం ఏం బావుంది అంటోంది సదరు నిర్మాత- శబ్నమ్ కపూర్. అదేం కాదు, డేట్లివ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించే వాళ్ల సినిమాల్లో నేను నటించలేదు అని మాత్రమే అన్నాను- అని నంగినంగిగా సణుగుతోంది ఐశ్వర్య. (ఈ సణుగుడు సల్మాన్ విన్నాడో లేదో మరి!).

చెపుతానుండు అమ్మతో!'' అన్నది.

బావ కౌగిలి నుంచి హడావుడిగా విడివడిన మనీష, ''ఏం చెపుతావేమిటమ్మా, పెద్ద! నాకాబోయే మొగుడితో సరదాగా కబుర్లు చెప్పుకోవటం కూడా తప్పేనా? రేపు నీ మొగుడితో గదిలో సరదాగా వుంటే నేనొచ్చి డిస్టర్బ్ చేస్తే నీకెలా వుంటుందే?'' అడిగింది.

'లాగిపెట్టి రెండిచ్చుకోవాలనిపిస్తుంది' అన్నది అర్పణ సీరియస్‌గా.

''అదేపని నిన్నిప్పుడు నేను చేస్తే ఎలావుంటుందిట!?'' మనీష అంతకన్న సీరియస్‌గా అన్నది.

''బావ ఇంకా నీ మొగుడు కాలేదుగా!''

''అవుతాడుగా కొన్ని రోజుల్లో!''

''నిజంగా మొగుడయ్యాక, బావతో నువ్వెలా సరసాలాడుకుంటే నాకేం? చాచిపెట్టి బావ చెంప పగలగొట్టుకుంటే నాకేం? ఏం బావా, నేను చెప్పింది కరెక్టేనా?'' బావని సాక్ష్యం వేసుకుంది అర్పణ.

''సెంట్‌పర్సెంట్ కరెక్ట్! నిన్నెవడు పెళ్లాడతాడోగాని వాడికి నా ప్రగాఢ సానుభూతి!'' అన్నాడు శ్రీధర్ నవ్వుతూ.

''పోనీ ఆ ఛాన్స్ ఏదో నువ్వే తీసుకోకూడదూ!'' అక్క వంక క్రీగంట చూస్తూ శ్రీధర్‌తో అన్నది అర్పణ.

''ఏయ్, తంతాను నాకు పోటీ వచ్చావేంటి? అసలు నిన్నీ గదిలోకి ఎవడు రమ్మన్నాడు?'' దబాయించింది మనీష.

''ఏం, ఇదేమైనా నీ పర్సనల్ రూమా? అయినా పట్టపగలు మీరిద్దరు ఈ గదిలో న్యూసెన్సేమిటి?''

''ఏం, నీకు అసూయగా వుందా?''

''ఉహు, చిరాగ్గా వుంది.. ఇంకా మీ ఇద్దరికి 'పెళ్లి' అనబడే లైసెన్స్ ఇంకా మంజూరు కాలేదు. అంతదాకా కనీసం నాలుగడుగులు దూరమైనా మెయిన్‌టెయిన్ చెయ్యాలి. అండర్‌స్టాండ్!'' కళ్లెగరేసింది అర్పణ.

''అండర్... స్టాండ్.. నీ బెదిరింపులకు నేనేమీ అదిరిపోవటం లేదుగానీ... అవుట్... అవుట్...'' మనీష తర్జనితో గుమ్మం వైపు చూపించింది.

అర్పణ సీరియస్‌గా శ్రీధర్ వంక చూసి, ''బావా ... నీకు అదంటే ఇష్టమా, నేనంటే ఇష్టమా? కమాన్... వెంటనే సమాధానం కావాలి నాకు!'' అన్నది.

''అదిగో మళ్లీ నాకాబోయే మొగుడ్ని టెంప్ట్ చేయటానికి ప్రయత్నిస్తున్నావు... మర్యాదగా వుండదు చెపుతున్నాను...'' ఉడుక్కుంది మనీష.

''బావా, ఇలా ఒంగు ఓసారి!'' అన్నది అర్పణ.

శ్రీధర్ కొద్దిగా ఒంగాడు.

అంతే! చటుక్కున అతని పెదాలమీద గాఢంగా ముద్దు పెట్టుకుని ''బై... శాడిస్ట్ అక్కా బై బై ...'' అంటూ పారిపోయింది అర్పణ.

''బాప్‌రే... నీ చెల్లెలు చాలా ఫాస్ట్‌గా వుందే! మూడ్ని నన్నే అదరగొట్టేసింది...'' ఆమె వెళ్లినవైపే చూస్తూ అన్నాడు శ్రీధర్.

కోపంతో ఉక్రోషంతో అతని షర్టు పట్టి బలంగా గుంజి ''ఏం?.. అది ముద్దు పెట్టగానే షాకయినట్టున్నావే!... జాగ్రత్త! దాంతో ఏమైనా సరసాలాడావంటే దాన్ని నిన్ను... ఏం చేస్తానో నాకే తెలీదు'' అన్నది మనీష.

''కూల్‌డౌన్ మనీష... ఎందుకంత కోపం? ఏదో బావని కదా అని అర్పణ ఆట పట్టించిందంతే! అయినా నేనేమైనా ఆట బొమ్మననుకున్నారా, లేక ఫుట్‌బాల్‌ననుకున్నావా- మీరిద్దరు నాతో ఆడుకోవటానికి!'' శ్రీధర్ గొంతులో ధ్వనించిన సీరియస్‌నెస్‌కి మనీష వెంటనే రియాక్టయింది.

''సారీ బావా!... నువ్వంటే నాకు ఎంతో ఎంతో ఇష్టం! నాది అనుకున్న నా అపురూపమైన వస్తువునెవరో లాక్కుపోవటానికి ప్రయత్నిస్తున్నారని భయం, బెంగ... నాచేత అలా అనిపించాయి... బావా, నేనంటే నీకిష్టమే కదూ...! నన్ను తప్పక పెళ్లి చేసుకుంటావు కదూ...!'' బేలగా అన్నది మనీష.

''పిచ్చిదాన, నాకెప్పుడూ నువ్వంటేనే ఇష్టం! మీ చెల్లెలు ఏదో నిన్ను ఏడిపించటానికి అలా చేసింది - అంతే! అయినా నాదంత నిలకడలేని బలహీన మనసు కాదు... అర్థం చేసుకో!'' అన్నాడు సిన్సియర్‌గా శ్రీధర్.

''బాబూ, ఇంకా స్నానం చెయ్యలేదా?... తర్వాత మాట్లాడుకుందురు గాని, వెళ్లి స్నానం చెయ్యి.'' లక్ష్మీరాజ్యం పిలిచింది.

''అలాగే నత్తా, వెళ్తున్నాను'' అన్నాడు శ్రీధర్.

ООО

శ్రీధర్ నారాయణ మేనల్లుడు. నారాయణ అక్క కొడుకు. నారాయణకు మనీష, అర్పణ, ఈశ్వర్ - ముగ్గురు పిల్లలు.

పెద్దమ్మాయి మనీష ఇంటర్ రెండో సంవత్సరం, అర్పణ మొదటి సంవత్సరం, ఈశ్వర్ పదో తరగతి చదువుతున్నారు. మనీషను శ్రీధర్‌కివ్వాలని చాన్నాళ్ల క్రితమే అక్కను అడిగారు నారాయణ. నారాయణ అక్క, బావ కూడా అందుకు సుముఖంగానే వుండే వారు మొదట్లో.

అయితే దరిమిలా నారాయణ అక్కతో, లక్ష్మీరాజ్యానికి మనస్పర్థలు రావటం జరిగింది. దాంతో శ్రీధర్‌కి మనీషను పెళ్లి చేయటానికి, నారాయణ అక్క అంగీకరించ లేదు. అయినా శ్రీధర్‌నెలాగైనా తమ అల్లుడిగా చేసుకోవాలని లక్ష్మీరాజ్యం పట్టుదల. అందుక్కారణం శ్రీధర్ నాలుగో సంవత్సరం బి.టెక్ చదువుతున్నాడు కంప్యూటర్స్‌లో. హైగా బుద్ధిమంతుడు, అందగాడు. అలాంటి సంబంధం

తేవాలంటే అయిదారు లక్షలు కట్నం కింద పొయ్యాలి. లక్ష్మీరాజ్యానికి చూస్తూ చూస్తూ అంత కట్నం ఇవ్వటం ఇష్టం లేదు. శ్రీధర్ అయితే మేనమామ కూతురన్న అభిమానంతో కట్నం లేకుండా చేసుకుంటాడని ఆమె ఎత్తుగడ. అందుకే శ్రీధర్‌ని రప్పించింది.

స్నానం చేసి వచ్చాక, వేడివేడిగా భోజనం వడ్డించింది లక్ష్మీరాజ్యం.

''మామయ్య ఇంకా రాలేదు కదా అత్తా! వచ్చాక ఇద్దరం కలసి భోంచేస్తాం'' అన్నాడు శ్రీధర్.

''మీ మామయ్య అప్పుడే వస్తారా? ప్రతిరోజూ ఏదొక వూరు క్యాంప్ వుంటుంది. ఏ అర్ధరాత్రికో వస్తారు. ఆయనకోసం ఎదురు చూస్తే భోజనం చేసినట్టే!'' లక్ష్మీరాజ్యం నవ్వుతూ అంది.

భోజనం దగ్గర మనీష, అర్పణ అతనికి వద్దంటున్న కొసరి కొసరి వడ్డించారు.

తర్వాత అతన్ని విడిగా పిలిచి, ''బాబూ నీతో ఓ విషయం మాట్లాడాలని పిలిపించాను'' అన్నది నాంది ప్రస్తావనగా లక్ష్మీరాజ్యం.

అత్త వైపు సాభిప్రాయంగా చూశాడు శ్రీధర్.

''నీకు మా మనీషను పెళ్లి చేసుకోవటం ఇష్టమేనా?'' అడిగింది.

''ఇష్టమే అత్తా! కాని, అమ్మా నాన్నల్ని ఒప్పించమని మావయ్యకు చెప్పు ... అమ్మక్కూడా ఇష్టమే!'' చెప్పాడు శ్రీధర్.

''ఒకవేళ మీ అమ్మ ఒప్పుకోలేదనుకో! నువ్వు మనీషను చేసుకోవటం మానేస్తావా?''

తలెత్తి చూశాడు శ్రీధర్. మనీష కవ్వించే చూపులతో అతన్నే చూస్తోంది. అత్తవైపు చూసి, ''అమ్మని ఒప్పించండి... అమ్మ నాన్నల్ని కాదనలేదు కదా...!'' అన్నాడు.

''సరే... రేపోసారి ఇక్కడ మంచి పేరున్న దర్గా వుంది. ఓసారి అక్కడకు వెళ్లి దర్శించుకు వద్దాం. అన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. నువ్వు పడుకో నాయనా! పక్కగదిలో నీకు పక్క వేయించాను. మీ మామయ్యతో ఉదయం మాట్లాడుకో వచ్చు'' చెప్పింది లక్ష్మీరాజ్యం.

తనకు కేటాయించిన గదిలోకి వెళ్లి పడుకున్నాడు శ్రీధర్.

అకస్మాత్తుగా ఎవరో తనమంచం మీద కూచున్నట్టనిపించి నిద్రలోకి జారుతున్న శ్రీధర్ చటుక్కున మేల్కొన్నాడు.

బెడ్‌లైట్ వెల్తురులో మనీషను గుర్తుపట్టాడు.

''బావా, నేనే!... నన్ను పెళ్లి చేసుకుంటావు కదూ...! చెప్పు బావా!'' అన్నది మనీష అతని ముఖంలో ముఖం పెట్టి.

''ఇందాక చెప్పాను కదా!... మా అమ్మ 'ఎస్' అంటే నేను రెడీ!'' అన్నాడు శ్రీధర్.

మనీష అతని గుండెల మీద తలపెట్టి ''నువ్వు కాదంటే నేను బతకలేను బావా!...'' అన్నది అతని పక్కనే పడుకుంటూ.

''అత్త మావయ్య చూస్తే బావుండదు. అన్నట్టు మీ నాన్న వచ్చాడా?'' అడిగాడు శ్రీధర్.

''ఆ... ఓ గంట క్రితమే వచ్చి భోంచేసి పడుకున్నారు డాడీ'' చెప్పింది మనీష.

ఆమె వెచ్చని పరిష్వంగం కోడె వయసులో వున్న శ్రీధర్ నిగ్రహానికి పరీక్ష పెడుతున్నట్టుగా వుంది. మనీష తలనిండా విరజాజులు, సంపెంగలు పెట్టుకుంది. దాంతోబాటు ఇంపోర్టెడ్ సెంట్ స్ప్రే చేసుకుంది. పరిమళాలు శ్రీధర్‌ని చుట్టుముట్టి అతనిలో మగాణ్ని రెచ్చగొట్టాయి.

మనీష తన ముఖాన్ని అతని గుండెలకు రుద్దుకుంది. అతని పెదాలకు తన పెదాల్ని అందించింది.

శ్రీధర్ చటుక్కున ఆమె పెదాల మీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు. రెండు చేతుల్ని అతని వీపు చుట్టు వేసి ఓణీని తీసేసి తన శరీరాన్ని అతని శరీరంతో పెనవేసింది మనీష.

శ్రీధర్‌లో సాయంత్రం రగిలిన అగ్ని ప్రజ్వరిల్లింది. ఆమె శరీరం నిండా ముద్దులతో ముద్రలు వేశాడు. ఆమె పెదాల మీద, కంఠం మీద, గుండె లోతుల మధ్య అలా దిగువ వరకు ఒకటే ముద్దుల వర్షం కురిపించాడు.

మనీష అతని గాఢ పరిష్వంగంలో పులకించిపోయి, ''బావా, నన్నేం చేస్తున్నావ్? నీ ప్రేమలో కరిగిపోతున్నాను. నాకేదోలా వుంది. పిచ్చి పిచ్చిగా వుంది... నన్నింకా నలిపివెయ్యి... నీ ఇష్టం...'' అంటోంది.

## ప్రీతీజింటా తాజా కనెక్షన్

*ఏమిటోనండీ! బాలీవుడ్‌లో స్నేహాలూ సంబంధాలూ అట్టేసాగవులా ఉంది. 'మార్క్'ని దాదాపు వదిలేసినట్టే ప్రీతీజింటా– అని అంటున్నారు బాలీవుడ్‌లో చెవులు కొరుక్కునే సపరేట్ డిపార్ట్‌మెంట్ వారు. ఆ మధ్య హైదరాబాద్‌లో జరిగిన బెనిఫిట్ మ్యాచ్‌కి క్రికెటర్ అజిత్ అగార్కర్‌తో చెట్టాపట్టా లేసుకుని తిరిగిన ప్రీతీజింటా ఈమధ్య ఎక్కువగా అతనితోనే గడుపుతోందట. (పాపం మార్క్ ఇక క్వశ్చన్ మార్కేనా?)*



## అన్ని ఛానెల్స్‌లో చూపించాలి

*గ్లామరంటే ఏమిటో కాదు, అసలు సినిమా యాక్టర్ కావడమే సగం గ్లామర్! గ్లామర్ అనే దానికి సరైన నిర్వచనం అంటూ వేరే ఏమీ లేదు. అంటోంది టాబూ – అంతేకాదుట, సినిమా, షో బిజినెస్, సక్సెస్, పాపులారిటీ, అన్ని ఛానెల్స్‌లోనూ కనిపించి కనువిందు చేయడమే– ఇదంతా కూడా గ్లామరేనట. గ్లామర్ ఉంటేనే పబ్లిసిటీ వస్తుందనే అర్థంతో అన్నదా ఈ బొమ్మ. ఏమోమరి! వీళ్లంతా కొత్తకొత్త అర్థాలు సృష్టించేస్తుంటారు– పబ్లిసిటీ కోసం.*





## జడేజా నెంబర్ల మాయ

**సినీతారలు, క్రికెటర్లూ వీరంతా భలే ప్రవర్తిస్తుంటారు. ఈ మధ్య ఓ హిందీ ఫిల్మ్ పత్రికా విలేఖరి-గురూ నీ ఫోన్ నెంబర్ ఇవ్వవా?- అంటూ జడేజాని అడగ్గానే, ఆ విలేఖరి ఏ పత్రిక బాపతో తెలీక గబగబా ఓ పది నెంబర్లు రాసిచ్చాడుట. తరువాత ఆ విలేఖరి తాను పలానా పత్రిక ప్రతినిధిని అని తన విజిటింగ్ కార్డ్ ఇవ్వగానే, అరెరె! నిజంగానే! మీరు ఆ పత్రిక వారా! ఐతే నేనిచ్చిన నెంబర్లు ఇలా ఇవ్వండి, నెంబర్ సరిగ్గా వేసిస్తా అంటూ కొత్త నెంబర్ రాసిచ్చాడుట. మరి జడేజానా? మజాకానా? లేకుంటే టబూ, మాధురిలతో తన సరస సంగీతాలను బైట కెక్కించరూ అంటూ గొణిగారుట ఇది తెలిసిన వారు.**

శ్రీధర్ ఆమె శరీరంలోని సూర్యుడు చూడని ప్రదేశాల్ని ఆర్తిగా, కోరికగా స్పృశిస్తున్నాడు. అంత కాలం నిగ్రహంతో చదువే లోకంగా తదేక దీక్షతో పుస్తకాలు చదువుకొంటూ వచ్చాడు. ఇప్పుడామె శరీరాన్నీ తదేక దీక్షతో చదువుతున్నాడు. ఎత్తుపల్లాల కొలతలను సర్వే చేస్తున్నాడు.

క్షణక్షణానికీ శ్రీధర్ పిచ్చివాడైపోతున్నాడు. మరికొద్ది క్షణాల్లో ఆమెపై పూర్తి ఆధిపత్యం సాధించి ఆమెలో మమైకం కాబోతున్న సమయంలో అకస్మాత్తుగా అమ్మ నాన్న గుర్తొచ్చారు అతనికి. చిన్నతనం నుంచి ఎంతో ప్రేమగా, నీతి పాఠాలు, కార్య దీక్ష నూరిపోసిన తల్లి, పట్టుదలను కఠోర పరిశ్రమను అలవాటు చేసి, తన భవిష్యత్తుకు బంగారు బాటవేసిన తండ్రి- కళ్లెదుట కనిపించినట్లయి చటుక్కున మనీషను వదిలేసి లేచిపోయాడు శ్రీధర్.

''బావా ... నేను చచ్చిపోతున్నాను ... వదిలి వెళ్లిపోకు బావా!'' అంటూ పలవరిస్తోంది మనీష.

సరిగ్గా అప్పుడే లక్ష్మీరాజ్యం, నారాయణ శ్రీధర్ కెదురుగా నిల్చున్నారు. శ్రీధర్ నిర్ఘాంతపోయాడు. ఇంతకాలం మావయ్య దృష్టిలో తనో గొప్ప ప్రయోజకుడు, బుద్ధిమంతుడు, తెలివైనవాడు... ఇప్పుడు...?! దోషిలా నిలబడవలసి వచ్చినందుకు తలకొట్టేసినట్టయింది శ్రీధర్‌కి.

''ఏం బాబూ, మా అమ్మాయిని నాశనం చెయ్యమని పంపిందా మీ అమ్మ? ఇదేనా నువ్వు చేసే ఉపకారం మాకు!'' వ్యంగ్యం ధ్వనించింది లక్ష్మీరాజ్యం గొంతులో.

''అత్తా... నువ్వు రమ్మని పిలిస్తేనే కదా నేనొచ్చింది! మళ్లీ అలా అంటావేం?'' అన్నాడు నిశ్చేష్టుడై శ్రీధర్.

''నేను రమ్మనటమేమిటి?... మా అమ్మాయిని ఎలాగైనా పాడు చేసి రమ్మని మీ అమ్మ పంపి వుంటుంది. నువ్వు లేకపోతే చచ్చిపోతున్నామని నేను గాని, నా కూతురుగాని రమ్మన్నామా మేము? నువ్వు ఎంగిలి చేసిన నా బిడ్డని మరొకడెవడు పెళ్లి చేసుకుంటాడు? దాని బతుకు నాశనం చేసిన నువ్వే దాన్ని పెళ్లి చేసుకో!... మీ అమ్మనాన్న అవునన్నా కాదన్నా చేసుకు తీరాలి. మీ నాన్న పెద్ద నీతి కబుర్లు చెపుతాడు కదూ! కొడుక్కు నీతి నేర్పలేదా?'' లక్ష్మీరాజ్యం యాగీ చేస్తూ అంది.

''అత్తా... నేను మనీషను ఏం చెయ్యలేదు. ఆమెను నాశనం చేశానని ఎందుకు అలా గొడవ చేస్తున్నావో అర్థం కావటం లేదు. మనీష తనంతట తనే నా గదిలోకి వచ్చి నిద్రపోతున్న నన్ను లేపింది... పెళ్లి చేసుకోమని కోరింది... అంతే! మరేం జరగలేదు మా మధ్య!'' చెప్పాడు శ్రీధర్.

''అలా బెల్లం కొట్టిన రాయిలా నిల్చుని చూస్తారేమిటండీ! ఓ ప్రక్క కన్న కూతురు జీవితం బుగ్గిపాలైపోతే, ఏం పట్టనట్టు అలా మౌనంగా వుంటారేమిటి?... రేపే వాళ్ల అమ్మానాన్నల్ని పిలిచి వెంటనే వీళ్ల పెళ్లికి ముహూర్తం పెట్టించండి. చాలు చాలు, ఊరందరికి తెలిసి మన మొహాన ఉమ్మెయ్యక ముందే, పరువు గంగపాలు కాకముందే మేలుకోవటం మంచిది!'' అన్నది లక్ష్మీరాజ్యం చిందులు వేస్తూ.

అప్పుడు నోరు విప్పాడు నారాయణ.

''ఏమోయ్, ఏమిటిదంతా? నువ్వెంతో మంచివాడవనుకున్నాను. ఇలాంటి ద్రోహానికి తల పడతావా?... నిజం చెప్పు, మనీషని... ఏం చేశావు? ... మీ అమ్మ నాతో గొడవ పెట్టుకుంది. నువ్వేమో ఎవరికి తెలియకుండా మా ఇంటికొచ్చి ఇంత అత్యాచారం...'' తండ్రి మాటలు పూర్తి కాకుండానే మనీష వాళ్ల మధ్యకొచ్చి నిల్చుంది.

''డాడీ... బావ తప్పేం లేదు...'' అని ఏదో చెప్పబోయేంతలో లక్ష్మీరాజ్యం, ''నువ్వు నోర్మూసుకుని లోపలకు వెళ్లు, చేసిన నిర్వాకం చాలుగాని!'' అంటూ గద్దించింది.

కాని మనీష అంతటితో ఊరుకోలేదు.

''డాడీ... అమ్మే బావ దగ్గరకు నన్ను పంపించింది. ఎలాగైనా బావని రెచ్చగొట్టమంది. అతనేం చేసినా అభ్యంతర పెట్టవద్దంది. నిన్ను బావ పెళ్లి చేసుకోవాలంటే ఇంతకన్న వేరే మార్గం లేదని చెప్పింది. బావంటే నాకు పిచ్చి ప్రేమ. అలాగైనా బావ నన్ను పెళ్లి చేసుకుంటే చాలనే ఉద్దేశంతో అమ్మ చెప్పిన దానికి అంగీకరించి బావను లేపి నేనే రెచ్చగొట్టాను. కాని... బావ వివేకం తెలిసినవాడు. నన్ను పాడు చేయకుండానే బయటకొచ్చేశాడు. అప్పుడే మీరు మమ్మల్ని చూశారు... బావ స్థానంలో మరెవరున్నా ఆ పరిస్థితులలో నన్ను పాడుచేసి వుండేవాడు... మీరందరు బావను దోషిని చెయ్యటం చూడలేక ఇదంతా చెప్పేశాను...'' అన్నది.

లక్ష్మీరాజ్యం మనీష రెక్క పట్టుకుని బరబర లోపలకు ఈడ్చుకుపోయింది.

నారాయణ మేనల్లుడి ముఖంలోకి చూడలేకపోయాడు.

అప్పటికప్పుడు శ్రీధర్ ఓ నిర్ణయాని కొచ్చాడు. తన దుస్తులు సర్దుకుని సూట్‌కేస్‌తో బయల్దేరాడు. నారాయణ వారించబోయాడు. ''ఇంత అర్థరాత్రివేళ ఎక్కడకు వెళ్తావు?...'' అంటూ.

శ్రీధర్ రోడ్‌మీదికొచ్చి అటుగా పోతున్న ఆటోనాపి ''బస్‌స్టేషన్‌కి పోనివ్వు'' అన్నాడు.